రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 75. ఓ మహిళా నీ చరిత్ర తిరగరాయి

కొత్త గొంతులు సవరిద్దాం - సరికొత్త పాటను నినదిద్దాం

కదలిరండి తరలిరండి మరల మరల మనకోసమే

మార్చి ఎనిమిది పిలిచెనండి కదలిరండి - తరలిరండి

ఇది మహిళా దినోత్సవ సందేశం

శత వత్సర స్త్రీ హక్కుల సంకేతం

'క్లారా జట్కిన్' సోదరి శంఖారావం

'కోపెన్ హాగన్' వేదిక విశ్వప్రకటనం

గనిలో కర్మాగారంలో నిలిచి

మనిషివన్న మాట మరచి

పదిమందికి నీ నెత్తురు పంచి

చీకటి తలదాలిచి

పగలు రేయి పాటుపడిన మానవీ!

ఎవరమ్మా ఇక ఎక్కువ నీకన్నా